www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -184 ఆదివారం15 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హైదరాబాద్ పై రేవంత్ కక్ష

### ప్రతీకారంతోనే హైడ్రాతో కూల్చివేతలు కెటిఆర్



- ఒక్క సీటు కూడా రాలేదని అసూయ
- లోకల్ ,నాన్ లోకల్ అంటూ రేవంత్ చెత్త రాజకీయం
- హైదరాబాద్ లో ఉన్న వాళ్లందరూ మా వాళ్లే
- పిఎసి పదవీ కోసం అరికాపూడి కాంగ్రెస్ లోకి జంప్
- రేవంత్ పై విరుచుకుపడ్డ కెటిఆర్

2లో.

- ఎన్నికల వరకే రాజకియాలు.. ఆ తరువాత కలిసి పనిచేద్దాం
- మూసీ ప్రక్షాళనకు మజ్లిస్ సహకారం తీసుకుంటున్నాం పేదల కోసం కొట్లాడే నాయకుడు అసదుద్దీన్
- కాంగ్రెస్‌కు రెండవసారి అవకాశం వస్తుందని నమ్ముతున్నా
- పుస్తకావిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




మిగతా 2లో.

## మూసీ ప్రక్షాళనకు మజ్లిస్ సహకారం తీసుకుంటాం

హైదరాబాద్ : శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రవక్త బోధనలైనా, భగవద్గీత, బైబిల్ సారాంశాలైనా మనకు చెప్పేది మంచి విషయాలే అని, విద్వేషాలు వదిలి శాంతియుతం గా జీవించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రస్తుత అధ్యక్షుడు, ప్రముఖ ఇస్లాం పండితుడు, రచయిత మౌ లానా ఖలీద్ సైఫుల్లా రహ్మాని రచించిన 'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ము ఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## మోదీ ఇంట్లో దీపజ్యోతి

### కొత్త లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని

న్యూఢిల్లీ:సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

పధాని నరేంద్ర మోదీ స్ధానిక లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసం సరికొత్త దీపజ్యోతిని సంతరించుకుంది. తన ఇంటికి సరికొత్త కళగా ఆవు దూడ కుటుంబ సభ్యురాలిగా వచ్చిందని, ఈ దూడకు దీపజ్యోతి అని పేరు పెట్టినట్లు మోదీ శనివారం ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. తమ నివాసంలోని తల్లి ఆవు పండంటి దూడకు జన్మనిచ్చింది. మా కుటుంబంలో అరుదెంచిన ఆడబిడ్డగా భావించాను, పైగా ముద్దులొలికే ఈ దూడ నుదుటిన జ్యోతి గుర్తు ఉంది. అందుకే ఈ దూడకు దీపజ్యోతి పేరు





పెట్టినట్లు మోదీ సందేశం వెలువరించారు. పుట్టిన దూడ ఓ బిడ్డగా ఇంటిలోపలికి రావడం, కలియతిరగడం, మోదీ ఈ దూడను ఎత్తుకుని ఉండటం వంటి లాలించడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో వెల్లువెత్తాయి. దూడతో కలిసి ఇంటి ఆవరణలోని తోటలో కూడా మోదీ కలియతిరిగారు. మన వేదాలలో గోవు సర్వసుఖ ప్రదాత అనే నానుడి ఉంది. ఇది తనకే కాదు అందరికీ స్ఫూర్తిదాయకమే అవుతుందని మోదీ తమ సందేశంలో పేర్కొన్నారు. మా ఇంటికి మరో సభ్యురాలు వచ్చింది. ఇంతకు మించిన ఆనందం ఏముందని స్పందించారు. దీపజ్యోతి మెడలో పూలమాల వేయడం, లాలించడం, ఈ చిన్నారి కూడా మోదీని వీడకుండా తిరగడం ఆసక్తికరం అయింది.

## మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు

- అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తాం
- ₹10 వేల కోట్లతో రామగుండంలో విద్యుత్ ఉత్పాదన కేంద్రం
- 2029 కల్లా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యం
- పత్తిపాక రిజర్వాయర్‌కు నిధులు మంజూరు చేస్తాం
- స్పష్టం చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో.



పెద్దపల్లి,:సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:
రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీరేని రుణాలను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలియజేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి సభలో మాట్లాడుతూ

## హైడ్రా చట్టబద్ధతపై త్వరలో ఆర్డినెన్స్



కీలక వ్యాఖ్యలు చేసిన కమిషనర్ రంగనాథ్ కొంతమంది హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్య కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు వెల్లడి

2లో.

## 20 న కేబినెట్ భేటీ

హైదరాబాద్ :సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:
హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో ఈ నెల 20 న సాయంత్రం 4 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఈ భేటీలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ భేటీలో భాగంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన న ష్టంపై చర్చ జరుగనుండగా, అదేవిధంగా కేం ద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారంపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ని ధుల కేటాయింపుతో పాటు రాష్ట్రంలో వరద న ష్టం, జిల్లాల వారీగా ఎన్ని నిధులు ఇవ్వాలన్న అంశంతో పాటు ధరణి స్థానంలో కొత్తగా తీ సుకొచ్చిన భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణ యం తీసుకునే అవకాశం ఉన్నట్లుగా తెలు స్తోంది. మూసీ ప్రక్షాళన వేగవంతంపై చేపట్టా ల్సిన చర్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణనపై ఇటీవల రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పుపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా



తెలుస్తోంది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు చేయాల్సిన కసరత్తుతో పాటు రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్పులపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. 'హైడ్రా'కు చట్టబద్ధత, జీహెచ్ఎంసి, హెచ్ఎండి పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్ఓసి జారీలో హైడ్రాను భాగస్వామి చేయడం వంటి విషయాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్టుగా తెలిసింది. రైతు రుణమాఫీ, రైతుభరోసా పథకం అమలు విధి, విధానాలు, కొత్త రేషన్ కార్డులపై కేబినెట్‌లో చర్చించనున్నట్టుగా సమాచారం. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 100 కొత్త పంచాయతీలు ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## నేడు పిసిసి చీఫ్‌గా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. మహిళలను మహారాణులుగా చేసేందుకు మహిళా సంఘాలచే సోలార్ పవర్ ప్లాంట్ లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో ఉత్పత్తి అయిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి అదనపు ఆదాయం చేకూరుస్తుందన్నారు.ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ప్రతినెలా ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల కరెంటుకు జీరో బిల్లు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిపాక రిజర్వాయర్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామన్నారు. రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కు పదివేల కోట్ల రూపాయలను త్వరలోనే మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎంపీ వంశీకృష్ణ, పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ లతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు పిసిసి చీఫ్‌గా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు

హైదరాబాద్ :సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:



కొత్త పిసిసి అధ్యక్షుడు మ హేశ్ కుమార్ గౌడ్ కోసం గాంధీభవన్ ముస్తాబయ్యింది. మహేశ్ కుమార్ గౌడ్ నేడు (ఆదివారం) మధ్యాహ్నం పద వీ బాధ్యతలను పిసిసి అధ్యక్షుడు, సిఎం రేవంత్‌రెడ్డి నుంచి ఈ బాధ్యతలను తీసుకోనున్నారు. ముందుగా పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం 12 గంటలకు భా రీ ర్యాలీగా బయలుదేరి అసెంబ్లీ ఎదురుగా ఉన్న తెలంగా ణ అమరవీరుల స్తూపం వద్ద ఉన్న గన్‌పార్క్ వద్దకు చేరుకుంటారు. అక్కడ అమరవీరులకు నివాళులు అర్పిస్తారు. అనంతరం అక్కడ నుంచి గాంధీ భవన్‌కు వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా బయలుదేరుతారు. మధ్యాహ్నం సుమారు 2 గంటలకు గాంధీ భవన్‌కు ఆయన చేరుకుంటారు.అక్కడ 2.45 నిమిషాలకు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నుంచి మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరిస్తారు. అనంతరం తర్వాత ఇందిరా భవన్ ఎదుట ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సి ఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రా ష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని పిసిసి వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి 29వ తేదీన తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కో టాలో మహేష్ గౌడ్ ఎమ్మెల్సీగా ఎన్నిక కాగా, ప్రస్తుతం ఆయన టిపిసిసి చీఫ్ పదవిని ఆదివారం నాడు స్వీకరించబోతున్నారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

### -కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొన్నం
### -రాజకీయాలకు అతీతంగా నిమజ్జనం
### -అందరూ శాంతియుతంగా పాల్గొనాలని వినతి



హైదరాబాద్:సెప్టెంబర్ 14,ప్రజావినికిడి: బిఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ%ౌ%హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పేనన్నారు. భౌతిక దాడులు మంచివి కాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తామని, పార్టీ ఫిరాయింపులను తాము ఎక్కడా ప్రోత్సహించలేదన్నారు. బిఆర్ఎస్ గతంలో టిడిపి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుందని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు బిఆర్ఎస్ మంత్రి పదవులు ఇవ్వలేదా..అంటూ పొన్నం ప్రశ్నించారు.ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తుందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని ్రంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. సోషల్ మ్రిడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసిందని, ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారని, జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు.నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా పోలీస్ యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. ఈ వేడుకల్లో మొత్తం 25 వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

# నంబరు ప్లేటు లేకపోవడంపై మోసం కేసా?..

### తెలంగాణ హైకోర్టు ఆశ్చర్యం

హైదరాబాద్:సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

వాహనానికి నంబరు ప్లేటు లేకుండా నడుపుతుంటే పోలీసులు మోసం కేసు నమోదు చేయడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అంతేగాకుండా వాహనాలకు పర్మిట్ల జారీ విధానానికి సంబంధించిన సెక్షన్ కింద కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టింది.

నంబరు ప్లేటు లేకుండా వాహనం నడుపుతున్న వ్యక్తిపై ఐపీసీ సెక్షన్ 420, మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 80(ఏ) కింద నమోదు చేసిన కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నంబరు ప్లేటు లేకుండా వాహనం నడుపుతున్నారన్న కారణంగా చార్మినార్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆర్.వసుంధరాచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.సుజన విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది ఆకాశ్ బాగ్లేకర్ వాదనలు వినిపిస్తూ పోలీసులు తనిఖీ సమయంలో నంబరు ప్లేటు లేదన్న కారణంగా వాహనాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి ఐపీసీ సెక్షన్ 420, సెక్షన్ 80(ఏ) కింద కేసు నమోదు చేశారన్నారు.ఈ అభియోగాల కింద పిటిషనర్ నేరానికి పాల్పడలేదన్నారు. ఆ వాదనలతో న్యాయమూర్తి ఏకీభవిస్తూ ఇది మోసం పరిధిలోకి రాదని తేల్చి చెప్పారు. వాహనాల పర్మిట్ల జారీకి సంబంధించిన సెక్షన్‌పై పెట్టిన కేసు చెల్లదంటూ.. ఆ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# హైదరాబాద్ పై రేవంత్ కక్ష

### రేవంత్ పై విరుచుకుపడ్డ కెటిఆర్



హైదరాబాద్ సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

హైదరాబాద్‌లో ఉన్న ప్రజలందరూ మా వారే అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . ప్రాంతీయతత్వంపై దాడులు గతంలోనూ లేవని ఇప్పుడూ ఉండవని అన్నారు. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అమెరికా నుంచి హైదరాబాద్ చేరుకున్న కెటిఆర్ నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు.. కొన్ని రోజులుగా జరుగుతున్న వివాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని కౌశిక్ కు భరోసా ఇచ్చారు..
%అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అరికాపూడి గాంధీ అనుచరులు పోలీస్ ఎస్కార్ట్ తో తమ ఎమ్మెల్యే పై దాడి కి వచ్చారన్నారు. పదేండ్ల లో ఎప్పుడు ఈ రకమైన దాడులు జరగలేదని అన్నారు.. చేతకాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరగకుడని పని ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు.అరికాపూడి గాంధీకి పోలీస్ ఎస్కార్ట్ ఇచ్చి మా వాళ్ళను హౌజ్ అరెస్ట్ చేశారని మండిపడ్డారు కెటిఆర్ . ప్రాంతీయ తత్వం ను చిల్లర ముఖ్యమంత్రి రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పదేండ్లు హైదారాబాద్ ప్రశాంతంగా ఉంది.హైదారాబాద్ లో తమకు అత్యధిక సీట్లు ఇచ్చారని,..అందుకే రేవంత్ హైదారాబాద్ ప్రజల మీద కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు.. హైదారాబాద్ ప్రజల మీద రేవంత్ రెడ్డి పగ పట్టి. అందుకే హైడ్రా పేరిట కూల్చుతున్నారని మండిపడ్డారు రేవంత్.22 సార్లు డిల్లి కి ఇక్కడికి రేవంత్ తిరిగారని, .ఏమి పికడానికి వెళ్ళారని నిలదీశారు. . హైదారాబాద్ లో శాంతి భద్రతల కంట్రోల్ లో లేవన్నారు. అరికాపూడి గాంధీ ఏ పార్టీ లో ఉన్నావు చెప్పాలని డిమాండ్ చేశారు కెటిఆర్ పార్టీ మారిన అని చెప్పిన నాయకులు ఎక్కడ ఉన్నారో చెప్పండని రేవంత్ ను నిలదీశారు..మీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులతో చాలా మందితో కొట్లాడామన్నారు. రాజశేఖర్ రెడ్డి చంద్రబాబుతో కొట్లాడినం నువ్వెంత బుల్లబ్బాయి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడికి ప్రోత్సాహం ఇచ్చిన పోలీస్ ల మీద కోర్టుకు వెళుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.
దిక్కుమాలిన పీఏసీ పదవి కోసం కాంగ్రెస్ లో చేరావా అంటూ అరికాపూడి గాంధీని కెటిఆర్ ప్రశ్నించారు.. తాజాగా తాను బిఆర్ఎస్ లోనే అంటుంటే నిజయోకవర్గ ప్రజలే నవ్వుకుంటున్నారని అన్నారు.. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏపార్టీలో ఉన్నాడో చెబుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం లో హేడ్ లైన్ మేనేజ్మెంట్ నడుతుందన్నారు. అసమర్థుడు జీవన్ యాత్ర లాగా పాలన నడుస్తుందని తెలిపారు. వంద రోజులలో అన్ని చేస్తామని చెప్పారు చేయలేదన్నారు.2 లక్షల ఉద్యోగాలు 2 లక్షల రుణమాఫీ మహిళలకి 2500 ఇస్తామని చెప్పి రాష్ట్రం లో అన్ని వర్గాలనీ రేవంత్ మోసం చేశారన్నారు కెటిఆర్ . బీఆర్ఎస్ నాయకులకు సమాధానం చెప్పలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ల కాళ్ళు ఏళు ్ళ పట్టుకుని కాంగ్రెస్ లో జాయిన్ చేసుకున్నారన్నారు. 10 మంది ఎమ్మెల్యేలు వచ్చారు మిగతా వాళ్ళు కూడా వస్తారని కాంగ్రెస్ నేతలు అన్నారని తెలిపారు. పిరయింపు దారుల పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పిరాయింపు చట్టం కిందికి వస్తుందని పార్టీ మారిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని తెలిపారు. పిరాయింపు దారుల పై చర్యలు తీసుకోవాలని కెపి వివేకానంద గౌడ్,కౌశిక్ రెడ్డి స్పీకర్ కు పిర్యాదు చేశారన్నారు. పిరాయింపు దారుల పై హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. పిరాయింపు దారులను రాజీనామా చేయమని చెప్పడం తప్పా? అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యే లను రాళ్ల తో కొట్టి చంప%శీ%దని రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు కెటిఆర్. .. రేవంత్ రెడ్డి మాట్లడినట్టుగా మా నాయకులు మాట్లాడలేదన్నారు.

# మూసీ ప్రక్షాళనకు మజ్లిస్ సహకారం తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ముహమ్మద్ ప్రవక్త బోధనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి రేవంత్ ఈ సం దర్భంగా అన్నారు. విద్వేష భావనల నుంచి దేశాన్ని, పోరాడి సాధించుకున్న స్వేచ్ఛను కాపాడుకోవాలంటే ప్రవక్త చెప్పిన శాంతి మార్గమే ఆచరణీయమని పే ర్కొన్నారు. అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు నగరానికి చెం దిన వ్యక్తి కావడం మనకు ఎంతో గౌరవం అన్నారు.రాజకీయాలు, ఎన్నికల్లో పరస్పరం తలపడినా, అభివృద్ధి విషయంలో మాత్రం అందరితో కలిసి పని చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ, ఈసా నదుల ప్రక్షాళన పనుల్లో స్థానిక ఎంఐఎం పార్టీ సహకారం తీసుకుంటున్నామని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా పేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని తెలిపారు. రాబోయే 10 సంవత్సరాలు ప్రజా ప్రభుత్వానికి అన్ని వర్గా లు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ కో రారు. గతంలో హైదరాబాద్ ఎంపిగా అసదుద్దీన్ ఒకవైపు, మరో వైపు తాను ఎంపీగా ఉన్నామని, ఆయన పలుమార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషించేదన్నారు. ఎందుకంటే విమర్శలు చే సిది నా సోదరుడే అనుకునేవాడినని రేవంత్ అ న్నారు. పార్లమెంట్‌లో పేదల తరపున మాట్లాడే వారు తక్కువ అయ్యారని, జైపాల్‌రెడ్డి లాంటి నే తలు లేకపోవడం లోటేనన్నారు. పేదల తరపున మాట్లాడడం, కొట్లాడుతున్న వారు అసదుద్దీన్ ఒ వైసి ఒకరు అని రేవంత్ ప్రశంసించారు.ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట అని, మి గతా సమయం అంతా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మేలు చేయడానికే పనిచేస్తామని అన్నా రు. మూసీ నదిలోకి హైదరాబాద్ నగరంలోని చె త్త అంతా వస్తోందని, దాన్నిప్రక్షాళన చేసేందుకు మజ్లిస్ పార్టీ సహకారం కూడా తీసుకుంటున్నామని అన్నారు. కార్పొరేట్ రంగంలో, వ్యాపారా ల్లో మన వాళ్లు అగ్రగామిగాఎదుగుతున్నారన్నా రు. పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లనుఇవ్వనున్నామ ని చెప్పారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు ప్రభుత్వాలను రెండు సార్లు ప్రజలు గె లిపించారు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారిఅవకాశం వస్తుందని నమ్ముతున్నట్లు సిఎం ధీమా వ్యక్తం చేశారు. ఆరాంఘర్‌లోని మెట్రో క న్వెన్షన్‌లో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపి అసదుద్దీన్, పండితులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కాల్వలకు గండ్లతో భారీగా నష్టం

### భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు - కేంద్రానికి నివేదిక అందించాలన్న ఉత్తమ్

హైదరాబాద్ :సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:



రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలకు తెలంగాణ నీటిపారుదలశాఖ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులతోపాటు శాశ్వత పునరుద్ధరణ దిశగా చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల కాల్వలు, చెరువులకు గండ్లు పడినట్టు గుర్తించారు. అందులో చిన్న నీటిపారుదల పరిధిలోని చెరువులకు 265 చోట్ల గండ్లు పడగా.. 285 చెరువులు దెబ్బతిన్నాయి. అదే విధంగా భారీ నీటిపారుదలతోపాటు మధ్యతరహా ప్రాజెక్టులకు చెందిన కాల్వలకు 132 చోట్ల గండ్లు పడగా.. 83 చోట్ల దెబ్బతిన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపంలోని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వ్టటెం పంప్ హౌస్‌లోకి వరదనీరు చేరింది. ఖమ్మం జిల్లాలోనూ వరద ప్రభావంతో భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మునిగిపోయి అందులోని పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 45వ జీవో ద్వారా నిధులు మంజూరు చేసింది. అంచనాల తయారీ, పరిపాలనా అనుమతులు, ఆర్థిక అనుమతుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంప్రదింపులు జరిపి, నిర్ణీత వ్యవధిలో పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదలశాఖ తెలిపింది. ఖరీఫ్ పంటను కాపాడటంతోపాటు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలతోపాటు పూర్తి స్థాయిలో నష్టం అంచనాలను రూపొందించినట్లు వివరించింది. తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.483 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక అందించింది. నీటిపారుదల శాఖ పరిధిలో జరిగిన నష్టానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరహా 94 ప్రాజెక్ట్‌ల్లో నీటినిల్వలు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# హైడ్రా చట్టబద్ధతపై త్వరలో ఆర్డినెన్స్

హైదరాబాద్::సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

హైడ్రాకు చట్టబద్ధతను కల్పిస్తూ త్వరలో ఆర్డినెన్స్ రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కొంతమంది హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నిస్తున్నారని, కానీ ఇది చట్టబద్ధమైనదేనని స్పష్టం చేశారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆ మేరకు జీవో నెం.99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటైందని వివరించారు.హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుందన్నారు. హైడ్రాకు విశేష అధికారాలు కూడా రాబోతున్నాయని తెలిపారు. ఆరు వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుందని, మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తామన్నారు. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పని చేస్తుందని వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం15 సెప్టెంబర్ 2024

## పార్టీ ఫిరాయింపుల్లో బిఆరెస్ కాంగ్రెస్

# దొందూ దొందే..

**వీధి రౌడీల్లాగ పరస్పర దాడులు సరికాదు..**

**బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఎం. రాజేశ్వరి..**



ప్రజావినికిడి,(మెట్టుగూడ):
తెలంగాణా రాష్ట్ర రాజకీయాలను చూసి ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో కాంగ్రెస్,బిఆరెస్ పార్టీలు దొందూ దొందేనని బీజేపీ రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఎద్దేవాచేశారు.గతంలో బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షం లేకుండా చేయాలని పన్నెండు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లాగ కొనుగోలు చేసి కొందరికి ఏకంగా మంత్రి పదవులు ఇచ్చిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తామేమి తక్కువ తినలేదని బిఆరెస్ పార్టీ ఎమ్మెల్యేలకు పదవుల ఆశజూపి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ పార్టీలో చేర్చుకుంటుందని కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలు రెండు ఒకే నాణేనికి బొమ్మ బొరుసు లాంటివని అన్నారు.గతంలో బిఆరెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ నిర్ణయం తీసుకున్న ప్రతిపక్ష పార్టీ హోదాలో మల్లు భట్టి విక్రమార్క ఏరోజు ఖండించలేదని బిఆరెస్ ప్రభుత్వానికి వత్తాసు పలికారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరినప్పుడు వారి శాసనసభ సభ్యత్వానికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశాకే బీజేపీ రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి బీజేపీలో చేర్చుకుందని అన్నారు.ప్రతిఒక్కరికి వారికీ ఇష్టమైన పార్టీలో చేరే హక్కు ఉందని కానీ ఒక పార్టీ గుర్తు మీద గెలిచి కేవలం పదవుల కోసం ఇంకొక పార్టీలో చేరడం రాజకీయ నైతిక విలువలను తుంగలో తొక్కడమేనని వారిని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమేనని అన్నారు. ఏది ఏమైనా రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం నడుచుకోవాలన్నారు. కానీ నిన్న జరిగిన పాడి కౌశిక్ రెడ్డి,అరికేపూడి గాంధీలు చట్టసభల్లో సభ్యులం అనే విషయం మరచిపోయి వీధి రౌడీల్లాగ పరస్పరం చేసుకున్న దాడులకు దిగడం సమంజసం కాదన్నారు.ఇలాంటి దాడుల వల్ల మిమ్మల్ని నమ్ముకొని గెలిపించిన ప్రజలకు మీరిచ్చే సందేశం ఏంటని మీరు మాట్లాడే మాటల వల్ల తేనేలొలుకు తెలుగు భాష సిగ్గు పడుతోందని అన్నారు.రాజకీయ నైతిక విలువలు,ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ఒక పార్టీ గుర్తు మీద గెలిచి ఇంకొక పార్టీలోకి మారితే వారి శాసనసభ్యత్వాన్ని రద్దు చేసి వారిని గెలిపించిన ప్రజల మనోభావాలను కాపాడాలని కోరారు.



## నేతన్నల సాధికారత కోసం పని చేస్తున్నాం

ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్): నేతన్నల సాధికారత కోసం ఎలాంటి లాభా పేక్ష లేకుండా పని చేస్తున్నామని వీవర్స్ ఎంపవర్ మెంట్, వెల్ఫేర్ అసోసియేషన్ వివర్స్ ఫౌండర్ డైరెక్టర్ రాంరాజ్ అవధూత, డైరెక్టర్ శ్రీమాన్ వంగరి అన్నారు.నారాయణగూడ రాజ్ మహెూల్లా పద్మశాలి సంఘంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచేనేత నైపుణ్యాలను నిలబెట్టడానికి నూతన ఆలోచనలకు నవీన ఆవిష్కరణలకు మద్దతిస్తూ ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం కేవలం ఒక చదివేనని అన్నారు. తద్వారనే ఆర్థిక స్థిరత్వం యువతకు సాధికారిక కల్పించాలని వివర్స్ కార్యక్రమాల ద్వారా నిరంతర ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా పద్మాక్షరి పేరిట 36 విద్యార్థులకు స్కాలర్ షిప్ తో పాటు నిష్ణాతులైన విద్యా వేత్తలకుమార్గదర్శకత్వాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ సాధించిన విద్యార్థులకు పై చదువుల కొరకు వివో ఫౌండేషన్ సహాయ సహకారాల్లో ముందుంటామన్నారు. కార్యక్రమంలో అడ్వైజర్ మహేష్ ఏడేపు, శ్రీనివాస్ చెరుపల్లి,పాడ్ కాస్టింగ్ నవీన్ సామల, ఇంజనీర్ విభాగం అధ్యక్షుడు పుట్ట పాండురంగం, శ్రీనివాస్,నవీన్ శ్యామల,రాజ్ కుమార్,భూమేష్ ఫణి కుమార్,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజ, అన్నదానం



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):
నారాయణగూడ శివాజీ నగర్ శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నేడు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ కార్పొరేటర్ ఓం ప్రకాష్ శిరీష యాదవ్, ఈ ఎస్ వి సి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు, మదన్,మహేష్, సాయి కిరణ్ పాల్గొని గణపతికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,వారు మాట్లాడుతూ గత 30 ఏళు ్లగా నిర్విరామంగా శివాజీ నగర్ లో విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శశి, చింటూ,రాజు,బాచి, శివ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో

# సీతారాం ఏచూరికి ఘన నివాళి..

**కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేస నివాళులు -ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు..**

**ఏచూరి జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శం..- సి.పి.ఎం.పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు నీరటి మల్లేష్..**





ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 14,
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సి.పి.ఎం. మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేస నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు నీరటి మల్లేష్ మాట్లాడుతూ, సీతారం ఏచూరి మరణం విచారకరమని సిపిఎం పార్టీకి తీరని లోటుగా భావించారు. భారతదేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరిది చెరగని ముద్ర అని,పేదల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన మేధావి అని అన్నారు. ఏచూరి నిస్వాగతంతో సిపిఎం పార్టీలో ప్రజల కొరకై ప్రజా ఉద్యమాలు దేశ ప్రజలను బడి దారి విష కోరల్లో చిక్కకుండా అలుపెరగని పోరాటం చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. రాజ్యసభ సభ్యునిగా జాతీయ కార్యదర్శిగా దేశ అభివృద్ధి కోసం జీవితం త్యాగం చేశారని అన్నారు.అన్ని వర్గాల ప్రజల కోసం రాజీ లేని పోరాటం చేసిన మేధావి సీతారాం ఏచూరి,దేశ రాజకీయాల్లో గౌరవాన్ని పొందారని అన్నారు.ఏచూరి జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆదర్శమని,ఆయన ఆశ సాధన కోసం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కేవై ప్రణయ్, ఏపూరి పవన్ కుమార్, కొత్తపల్లి మల్లేష్, ప్రమోద్,కె భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రీవాల్యుయేషన్‌లో పాస్ అయ్యే విద్యార్థులు సప్లిమెంటరీ ఫీజు ఎందుకు కట్టాలి..?



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 14,
ఉస్మానియా యూనివర్సిటీలో రీవాల్యుయేషన్ కు వచ్చిన డబ్బులు విద్యార్థులకు తిరిగి చెల్లించకుండ ఆ డబ్బులు ఎక్కడికి మల్లుతున్నాయని స్వామి నారాయణ గురుకులం బిఈడి విద్యార్థి కె శ్రీను నాయక్ ప్రశ్నించారు.ఉస్మానియా యూనివర్సిటీలో భారీ కుంభకోణం. జరుగుతోందన్నారు.రీవాల్యుయేషన్‌లో పాస్ అయ్యే విద్యార్థి సప్లిమెంటరీ ఫీజు ఎందుకు కట్టాలని ప్రశ్నించారు.ఉస్మానియా యూనివర్సిటీలో భారీ కుంభకోణం. ఇదేమి మొదటి సారి కాదు గత కొన్నేళ్లుగా జరుగుతున్న వైనం రీవాల్యుయేషన్ ఫలితాలు వెలువడకముందే సప్లిమెంటరీ పరీక్ష ఫీజు కట్టించుకుంటున్నారు. యూనివర్సిటీ పరిధిలో జరిగే డిగ్రీ ,పీజీ,బిఎడ్ ఇతర పరీక్షలోను ఇదే వైనం ఉదాహరణకు ఒక విద్యార్థికి వెయ్యి రూపాయలు సప్లిమెంటరీ పరీక్ష ఫీజు కట్టి రీవాల్యుయేషన్ లో పాస్ అయితే ఆ వెయ్యి రూపాయలు నష్టపోయినట్టే ఒకవేల పదివేల మంది విద్యార్థులు రీవాల్యుయేషన్ లో పాస్ అయితే వాళ్ళు కట్టిన సప్లిమెంటరీ ఫీజు విలువ కోటి రూపాయలు.అల ఎన్ని వేల విద్యార్థులు నష్టపోతున్నారు.ఒక సంవత్సరానికి రెండు సెమిస్టర్లు.అంటే ఎన్ని కోట్ల రూపాయలు అవుతున్నాయో అర్థం చేసుకోండి తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా

## పాటల సిడిని ఆవిష్కరించిన టాడీ టాపర్స్ సెల్ చైర్మన్ కే.నాగరాజు గౌడ్..


**పాల్గొన్న టాడీ టాపర్స్ సెల్ నేతలు..**




ప్రజావినికిడి,
(నాంపల్లి):సెప్టెంబర్ 14,:
ఆదివారం గాంధీ భవన్ లో పిసిసి అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా రూపొందించిన పాటల సిడిని టీపీసీసీ కల్లుగీత కార్మిక సంఘం విభాగం కె.నాగరాజు గౌడ్, వైస్ చైర్మన్ శంబుల శ్రీకాంత్ గౌడ్ తదితర రాష్ట్ర నేతలతో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షునిగా ఆదివారం గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయడం బడుగు బలహీన వర్గాలకు శుభసూచకమని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రానున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రేటర్ హైదరాబాదు తో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి, అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గాంధీ భవన్ కు తరలివస్తున్నారని వారు తెలిపారు. ఎన్ఎస్ యుఐ లో చురుకైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్,పిసిసి లోను ఎన్నో పదవులను చేపట్టి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని వారు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పిసిసి అధ్యక్షునిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశమిచ్చి ప్రోత్సహించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహేష్ కుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీగా కూడా అధిష్టానం అవకాశం కల్పించిందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా మహేష్ కుమార్ గౌడ్ కు పిసిసి పగ్గాలు ఇచ్చి బీసీలకు ముఖ్యమంత్రి ప్రోత్సాహాన్ని ఇచ్చారని వారు ఈ సందర్భంగా వారు కొనియాడారు. చురుకుగా జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తాము అందరం కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీకి,అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా పనిచేసే పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేషమైన సేవలు మహేష్ కుమార్ గౌడ్ అందించారని, సరియైన సమయంలో సరియైన వ్యక్తికి పిసిసి పగ్గాలు అప్పగించడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని టీపీసీసీ టాడీ టాపర్స్ సెల్ కె.నాగరాజు స్పష్టం చేశారు.ఈ సీడీ కార్యక్రమం లో టీపీసీసీ టాడీ టాపర్స్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ గౌడ్ ముద్దగొని,నరేందర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాహుల్ గౌడ్, నిజాంబాద్ జిల్లా ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ రాజ నరేందర్,టీపీసీసీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు,మాజీ కార్పొరేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ భవ యువ నాయకునీ జన్మదినం సందర్భంగా

## అంగన్వాడీ కేంద్ర విద్యార్థులకు చేయూత..



ప్రజావినికిడి,(షాద్ నగర్):లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ వారి ఆధ్వర్యంలో స్టార్స్ అధ్యక్షులు గండు నారాయణ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ యువమొర్చ రాష్ట్ర నాయకులు జాతీయ భావ యువ నాయకుడు కొండోజు వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా షాద్ నగర్ లోని 22వ వార్డు లోని ఒకటవ అలాగే తొమ్మిదవ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులు 30 మందికి పలకలను మరియు స్కూల్ కి టేబుల్స్ ని దాత సహాయంతో వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య లయన్ ట్రెజరర్ అశోక్ కుమార్ మురళి మల్చలం వార్డు కౌన్సిలర్ లయన్ యాదగిరి యాదవ్ ప్రదీప్ నరసింహారావు, రాము,అలాగే కాలనీవాసులు స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ అంగన్వాడీ కేంద్ర టీచర్ పావని అలాగే 9వ కేంద్రం టీచర్ కాలనీవాసులు ఉపాధ్యాయులు అందరూ కూడా పాలుపంచుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







### వినాయక నవరాత్రుల సందర్భంగా మహిళలు

## విఘ్నేశ్వరునికి విశేష పూజలు..

ప్రజావినికిడి,(నాగోల్): నాగోల్ డివిజన్ బండ్లగూడ శ్రీనివాస్ కాలనీలో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు..ఎల్లప్పుడూ ఆ విగ్నేశ్వరుడి అస్సిస్సులు అందరికీ ఉండాలని అన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా సైదాబాద్ శ్రీ విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ గణేష్



ప్రజావినికిడి,(సైదాబాద్): ఈ సారి త్రిముఖి గణేష్ గా దర్శనం. శనివారం భక్తులకు అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



## ఫిల్మ్ నగర్ చౌరస్తాలో వినాయక మండపంలో పూజలు నిర్వహించిన స్పీకర్ గడ్డం ప్రసాద్...



ప్రజావినికిడి, (ఫిల్మ్ నగర్): సెప్టెంబర్ 14, ఫిలింనగర్ చౌరస్తాలో ఫిలింనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ వచ్చి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్,ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగరావు, వినాయకుని విగ్రహ దాత జుజ్జువరపు రవి, రవి నాయక్,శ్రీనివాస్, వంశీ,శ్యామ్,కాటూరి రమేష్,ఆకుల రాజు తదితర నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ధనరాజ్ రాథోడ్ జన్మదిన వేడుకలు.. పాల్గొన్న ప్రముఖులు..



ప్రజావినికిడి, (ఖైరతాబాద్): సెప్టెంబర్ 14, ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ డిసిసి ఎస్టి సెల్ అధ్యక్షులు, బంజారాహిల్స్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ధనరాజ్ రాథోడ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఖైరతాబాద్ జిల్లా నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు వచ్చి ధనరాజ్ రాథోడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి,బొకే ఇచ్చి,కేక్ కట్ చేసి అభిమానుల ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లో ఏర్పాటుచేసిన వినాయక మంటపంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధనరాజ్ రాథోడ్ మాట్లాడుతూ, తనపై అభిమానం ఉంచి జన్మదిన వేడుకలను నిర్వహించిన శ్రేయోభిలాషులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం,ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండటం తన అదృష్టమని అన్నారు.

# హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని పూజ కార్యక్రమంలో

### బిజెపి షాద్ నగర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మల్చలం రాము దంపతులు..



ప్రజావినికిడి, (శంషాబాద్): శనివారంరోజు శంషాబాద్ మండల్ లోని చౌదర్ గూడా గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి షాద్ నగర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మల్చలం రాము దంపతులు పాల్గొని ఆయన మాట్లాడుతూ, ఆ గణనాథుని కృపాకటాక్షాలు గ్రామంలో ప్రతి కుటుంబంలో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకోవడం జరిగింది అని పూజ అనంతరం గ్రామ ప్రజలకు మల్చలం శంకర్ దాసు వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో



హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మానవత్వమే పరమావిధిగా జి.శ్రీహాన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

### బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమం...

### ఔదార్యాన్ని చాటిన గుజ్జ వీణ,సతీష్ రెడ్డి దంపతులు..





ప్రజావినికిడి, (హైదరాబాద్): అవకాశం దొరికితే చాలు సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండే గుజ్జ సతీష్ రెడ్డి, వీణ దంపతుల తనయుడు జి.శ్రీహాన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్ లోని బస బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఉన్న పేషంట్ల కు బీదలకు శ్రీహాన్ రెడ్డి పుట్టినరోజు (14.09.2024) సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది నిరుపేదలు హాజరై తృప్తిగా భోజనం చేశారు. ఎక్కడో నగర శివారు తుర్కయంజాల్ ప్రాంతంలో నివాసం ఉండే జి.సతీష్ రెడ్డి కుటుంబం సేవా దృక్పథంలో మాత్రం ముందుంటుంది. వాళ్ల ఇంట్లో కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలు, శుభకార్యాలు వస్తే చాలు సకుటుంబ సపరివారంగా అప్పటికప్పుడు యంజాలకి సుదూర ప్రాంతమైన పబ్లిక్ గార్డెన్స్ లో శ్రీమతి జి.వీణరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని పబ్లిక్ గార్డెన్స్ వద్ద 12వ తేదీన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. అదేవిధంగా గతంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఆ దంపతులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా శనివారం (27వ తేదీ జులై) సతీష్ రెడ్డి, వీణ దంపతుల ప్రియమైన పెద్ద కుమారుడు జి.సుహాన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సమీపంలోని నిరుపేద కుటుంబాలకు రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది నిరుపేదలు, పేషెంట్లు,ఆ అబ్బాయిని వారి తల్లిదండ్రులను, అమ్మమ్మ లక్ష్మి, నానమ్మ ఇందిరమ్మ, తాతయ్యలు లింగారెడ్డి శేఖర్ రెడ్డి లను ఆశీర్వదించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుల, మత,ప్రాంతాలకు అతీతంగా హాజరయ్యారు. ఏది ఏమైనప్పటికి తాము సంపాదించే దాంట్లో కొంతమేరకు బీద ప్రజలకు సేవ చేసి తృప్తిని,సంతృప్తిని పొందే వీణ సతీష్ రెడ్డిల-దంపతులను అభినందించాల్సిందే. ఇదిలా ఉండగా శనివారం వీణ,సతీష్ రెడ్డి దంపతుల చిన్న కుమారుడు శ్రీహాన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి,వీరేష్ రాజశేఖర్ లతో పాటు,పలువురు శ్రేయోభిలాషులు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాగోల్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లో

## విగ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కోపరేటివ్ బ్యాంక్ కాలనీ మమత నగర్ధనలక్ష్మి ఇంద్రప్రస్త కాలనీలలో నెలకొల్పిన మహా గణనాధుని విగ్రహాలను నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దలా ఐలయ్య,రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## శ్రీజ డెయిరీతో హరీష్ రావు అక్రమాలు

### మదర్ డెయిరీ విజేతలకు మంత్రి కోమటిరెడ్డి అభినందనలు



నల్గొండ ?సెప్టెంబర్ 14,ప్రజావినికిడి: మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీష్‌రావు బినామీ అని.. ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎంపికైన మధుసూదన్ రెడ్డికి, ఈ ఎన్నికలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్‌లకు ఎన్నికల అధికారితో కలిసి సర్టిఫికెట్‌లను మంత్రి కోమటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో 6కు 6 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తెలిపారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లు, హాస్పిటళ్లకు మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని... ఆ రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మదర్ డైరీ పాలు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను మంత్రి కోమటి రెడ్డి కోరారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచే లడ్డూల తయారీకి అవసరమయ్యే నెయ్యిని అందజేయాలని మంత్రి కొండా సురేఖకు తెలిపారు. దీంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జారీ చేసిన పాత జీవోను వెంటనే రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాలకు లడ్డూల తయారీకి మదర్ డైరీ నుంచి నెయ్యి తరలింపును వెంటనే ప్రారంభించాలని మంత్రి కొండా సూరేఖను కోరారు ఇలా చేయడం ద్వారా రూ. 60 కోట్ల అప్పులో ఉన్న మదర్ డైరీ అప్పును త్వరగా తీర్చే అవకాశం ఉందని అన్నారు. బర్లు, గొర్లలోనే కాకుండా పాల ఉత్పత్తిలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం మదర్ డైరీ అభివృద్ధికి కృషి చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి..

### అప్పారెడ్డి గూడా ఏకైక గణనాథుడికి ఎమ్మెల్యే శంకర్ పూజలు.. వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదానం..





ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో స్థానికులు ఏకైక వినాయకుడిని ఏర్పాటుచేసి గ్రామ ఐక్యమత్యాన్ని చాటారని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అభినందించారు. శనివారం రాత్రి అప్పారెడ్డి గూడా గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద స్వయంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్ సొంతంగా గ్రామస్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఐక్యమత్యమే మహాబలం అని అన్నారు. ఎంతోకాలంగా గ్రామస్తులు ఒకటే వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ఐక్యతలో ఆదర్శంగా నిలబడ్డారని అభినందించారు. తన వంతు సహకారం ఈ గ్రామానికి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. గ్రామస్తులు ఆధ్యాత్మికంగా వినాయక నవరాత్రుల సందర్భంగా ఎంతో ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా చేస్తున్న కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శం కావాలని అన్నారు. అప్పారెడ్డి గూడ గ్రామంతో తనకు ఎనలేని అనుబంధం ఉందని అన్నారు. ఇక్కడి గ్రామస్తులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ శ్రీధర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, మాజీ గ్రామ ఉపసర్పంచ్ సీతారాం, మాజీ వార్డు సభ్యులు ప్రభాకర్,నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్,రోమియో రమేష్ తదితర గ్రామస్తులు మహిళలు పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వారసత్వ రాజకీయాలే పెనుశాపం

### అందమైన జమ్మూకశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయి
### ఇక్కడి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయి
### మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది
### దోడా ఎన్నికల ప్రచార సభలో మోదీ



జమ్మూ: :సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస పీల్చుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రకృతి సౌందర్యానికి మారుపేరైన జమ్మూకశ్మీర్‌ను ఇక్కడి వారసత్వ రాజకీయాలు దారుణంగా దెబ్బతీశాయని, పెనుశాపంగా మారి ప్రజల భవిష్యత్తును నాశనం చేశాయని మండిపడ్డారు. వారసత్వ రాజకీయ పార్టీలు సొంత బిడ్డల సంక్షేమమే తప్ప ప్రజల బాగోగులు ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నూతన నాయకత్వాన్ని పైకి ఎదగనివ్వలేదని ఆరోపించారు.

వారసత్వ రాజకీయాలకు పోటీగా నూతన నాయకత్వాన్ని ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. 2014లో తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే ఇక్కడ నాయకత్వ నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు. శనివారం జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో భారీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అద్భుతమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మళ్లీ అధికారంలోకి వస్తే అధోగతేనని తేల్చిచెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ విదేశీ శక్తులకు టార్గెట్‌గా మారిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఈ ప్రాంత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని స్పష్టంచేశారు. గత నాలుగు దశాబ్దాల్లో దోడా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోదీ కావడం విశేషం. సభలో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే...

#### యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం

"ఉగ్రవాద భూతం వల్ల జమ్మూకశ్మీర్ యు వత తీవ్రంగా నష్టపోయారు. ఇక్క డ అధికారం వెలగబెట్టిన పార్టీలు ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ కుటుంబ స్వామ్యాన్ని పెంచి పోషించాయి. యు వతను రాజకీయాల్లో ప్రోత్సహించలే దు. 2000 సంవత్సరం నుంచి పంచా యతీ ఎన్నికలు నిర్వహించలేదు. 2014 తర్వాత బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, జిల్లా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికలు జరగలేదు. మేము అధికారంలోకి వ చ్చాక ఆయా ఎన్నికలు నిర్వహించాం. యువ నాయకత్వానికి పెద్దపీట వేశాం.

#### వెండితెరపై మళ్లీ జమ్మూకశ్మీర్ అందాలు

ఉగ్రవాద బాధితురాలు షగున్ పరిహార్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్ కేటాయించాం. ఉగ్రవాదాన్ని పూర్తిగా పెకిలించాలన్న మా అంకితభావానికి ఇదొక ఉదాహరణ. 2018 నవంబర్‌లో షగున్ తండ్రిని, బంధువును ఉగ్రవాదులు కాల్చిచంపారు. జమ్మూకశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా, పర్యాటకుల స్వర్గధామంగా మార్చాలన్నదే మా లక్ష్యం. అంతర్జాతీయ సినిమా షూటింగ్‌లు ఇక్కడ జరిగే పరిస్థితి రావాలి. వెండితెరపై జమ్మూకశ్మీర్ అందాలు మళ్లీ కనిపించేలా చర్యలు తీసుకుంటున్నాం.

#### ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తారట!

కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, బీజేపీ హామీల మధ్య తేడాలను ప్రజలు గమనించాలి. ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని ఆ మూడు పార్టీలు చెబుతున్నాయి. అంటే ప్రజల హక్కులను మళ్లీ దోచుకుంటారట! రిజర్వేషన్లు, ఓటు హక్కును రద్దు చేస్తారట! ఆర్టికల్ 370తోపాటు ఆర్టికల్ 35ఏ పునరుద్ధరిస్తే ఆడబిడ్డలను తీరని అన్యాయం జరుగుతుంది. మూడు పార్టీల మేనిఫెస్టో అమల్లోకి వస్తే పాఠశాలలు మళ్లీ అగ్నికి ఆహూతవుతాయి.

కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం నిజాయతీ లేదు. అధికారంలోకి రావడానికి అవినీతి, వారసత్వ రాజకీయాలు, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడడం ఆ పార్టీకి అలవాటే. అమెరికాలో భారతీయ జర్నలిస్టుపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల గురించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నోరువిప్పుతారా? అని శామ్ పిత్రోడాను ప్రశ్నించినందుకు గదిలో బంధించి దారుణంగా కొట్టారు. ఇలా చేయడం మన దేశ గౌరవాన్ని పెంచుతుందా? కాంగ్రెస్ రాజకుటుంబం అత్యంత అవినీతిమయమైన కుటుంబం. వారసత్వ రాజకీయాలు చేస్తున్న ఆ కుటుంబం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి మరో 20 సీట్లు వచ్చి ఉంటే బీజేపీ నేతలను జైలుకు పంపించేవాళ్లమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అంటే వారి ఎజెండా అదేనా? మమ్మల్ని జైల్లో పెట్టడానికే కాంగ్రెస్‌కు అధికారం కావాలా? ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అక్కర్లేదా?" అని ప్రశ్నించారు.

# సీతారాం ఏచూరికి తుది వీడ్కోలు

### దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని తెలుగు రాష్ట్రాల నేతల ఆవేదన



దిల్లీ::సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

అనారోగ్యంతో కన్నుమూసిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి తెలుగురాష్ట్రాలకు చెందిన వామపక్ష పార్టీలు, ఇతర పార్టీలకు చెందిన నేతలు అంతిమ వీడ్కోలు పలికారు. సీపీఎం ఏపీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ కార్యదర్శి పి.మధు, సీనియర్ నాయకులు పుణ్యవతి, హేమలత, ఆర్.అరుణ్‌కుమార్, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, వి.కృష్ణయ్య, తెలంగాణ నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు, బి.వెంకట్, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, జాన్‌వెస్లీ, డీజీ నరసింహారావులు జోహార్లు అర్పించారు. అలాగే భాజపా ఎమ్మెల్యే, కేంద్రమాజీ మంత్రి సుజనాచౌదరి శనివారం ఉదయమే సీతారాం ఏచూరి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఇక్కడి ఏకేజీ భవన్‌లో సామాజిక కార్యకర్త బెజవాడ విల్సన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి, బీఆర్ఎంసీ కేఆర్ సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్, జేడీశీలంలు సీతారాం ఏచూరి పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి దివంగత నాయకుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పి.మధు మాట్లాడుతూ సంక్లిష్ట సమయంలో సీతారాం ఏచూరి కన్నుమూయడం పార్టీకి తీరని లోటని అన్నారు. తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 2025 ఏప్రిల్‌లో చెన్నైలో జరుగబోయే పార్టీ 24వ మహాసభలో ప్రస్తుత పరిస్థితులను చర్చించి, ప్రత్యామ్నాయ విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్న సమయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం పార్టీకి పెద్ద దెబ్బ అన్నారు.

## సమగ్ర బీసీ కులగణనపై షెడ్యూల్ ప్రకటించాలి

### రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నేతలు



బషీర్‌బాగ్,: సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:
రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర బీసీ కులగణనపై విధివిధానాలను రూపొందించి తక్షణమే షెడ్యూల్‌ను ప్రకటించాలని అఖిలపక్ష, పలు బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కులగణన ప్రక్రియను మూడు నెలల్లో పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసి వారం రోజులవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బీసీ సంఘాలు ఉద్యమిస్తాయని స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయకర్తగా హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం తగదన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక కులం ఏపీలో బీసీ, మహారాష్ట్రలో ఎస్టీ జాబితాలో ఉందని, దీని దృష్ట్యా కులాలపై మేధోమథనం జరగాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ మాట్లాడుతూ కులగణన ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల నేతలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పోర్ట్‌బ్లెయిర్ పేరు శ్రీ విజయపురంగా మార్పు

# కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్



అమరావతి, :సెప్టెంబర్ 14,ప్రజావినికిడి:

అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌ను శ్రీ విజయపురంగా మార్చాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు, వలసవాద పాలనకు గుర్తుగా ఉన్న పేరును తీసేయడం భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును 'శ్రీ విజయపురం' గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు. వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ, భారతదేశం సాధించిన విజయాలకు గుర్తుగా 'శ్రీ విజయపురం' పేరు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కొనియాడారు. భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



# 'మట్కా' సెట్స్ లో మాస్ అవతార్ లో మెగా ప్రిన్స్

కరుణ కుమార్ దర్శకత్వంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ 'మట్కా' అనే టైటిల్ ని లాక్ చేసారు.

ఈ పాన్-ఇండియన్ చిత్రంలో మీనాక్షి చౌదరి మరియు నోరా ఫతేహి కథానాయికలగా నటిస్తున్నారు. 1958 నుండి 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే కథ కారణంగా వరుణ్ తేజ్ మట్కాలో ఇప్పటి వరకు అత్యంత సవాలుగా ఉండే పాత్రను పోషిస్తున్నాడు. ఈ చిత్రం వరుణ్ తేజ్ పాత్ర యొక్క యవ్వనం నుండి వృద్ధాప్యం వరకు ప్రయాణాన్ని ప్రదర్శిస్తుంది. ఈ పీరియాడికల్ డ్రామా భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.ఈ సినిమా హైదరాబాద్‌లోని రామానాయుడు ఫిల్మ్ సిటీ (%=ఖీజ%)లో చివరి షెడ్యూల్‌ను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్ నుండి వరుణ్ తేజ్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ పిక్ లో నటుడు మాస్ అవతార్ లో కనిపిస్తున్నాడు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది అని సమాచారం.మట్కా ఒక పీరియడ్ మరియు యాక్షన్-ప్యాక్డ్ చిత్రంగా రూపొందుతోంది. డీటైలింగ్ మరియు ప్రామాణికతపై దృష్టి సారించి, చిత్రానికి రెట్రో టచ్ ఇవ్వడానికి టీమ్ తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవిశంకర్ మరియు ఇతరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ క్రూలో జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ కంపోజర్, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రాఫర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్ గా ఉన్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై డా.విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు.

# అదృష్టం కలిసిరాని అందాల ముద్దుగుమ్మ..

తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది.దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్.తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్.1994లో ముంబైలో జన్మించిన హీరోయిన్ రితికా సింగ్. కేవలం కథానాయిక మాత్రమే కాదు.. మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారిణి. 2009లో భారతదేశం తరపున ఆసియన్ ఇండోర్ గేమ్స్, సూపర్ ఫైట్ లీగ్ పోటీల్లో పాల్గొంది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.2012లో ఇరుదుచుట్రు అనే తో సినీ ప్రపంచంలోకి తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేశ్ సరనస గురు తో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ తో రితికా తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఆ తర్వాత రాఘవా లారెన్స్ నటించిన శివలింగ లో నటించింది. అయితే నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన రితికా.. ఆ తర్వాత సరైన హిట్ అందుకోలేదు. ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు.ఇన్ కార్, పిచ్చకారెన్ 2, వనంగ ముడి, కొలై, కింగ్ ఆఫ్ కొత అనే లతో అలరించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న రితికా.. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది.






# అలాంటి సీన్స్ చేయడం అంత ఈజీ కాదు'..

## మాళవిక మోహనన్..

ఇటీవలే తంగలాన్ తో సూపర్ హిట్ అందుకుంది హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం చేతినిండా లతో చాలా బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. తెలుగుతోపాటు హిందీ చిత్రపరిశ్రమలోకి కూడా ఎంట్రీ ఇస్తుంది.యుధ్రా మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేస్తుంది మాళవిక. అయితే ఇందులో కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లో నటించింది. తాజాగా అలాంటి సీన్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రొమాంటిక్ సీన్స్ చేయడం అంత సులభం కాదన్నారు.రొమాంటిక్ సీన్స్ చిత్రీకరించేటప్పుడు ఏ సెట్ లోనైనా అందుకు సంబంధించిన కో ఆర్డినేటర్ ను నియమిస్తున్నారు. నటీనటులు ఆ సీన్స్ చేసేముందు ఇబ్బందిపడకుండా ఎలా యాక్ట్ చేయాలో వారు చెబుతుంటారు. అది చాలా మంచి నిర్ణయం.కానీ సాథియా సాంగ్ గురించి చెప్పినప్పుడు నేను, సిద్ధాంత్ చాలా కంగారుపడ్డాం. మేము చేయగలమా అని సందేహపడ్డాం. సముద్ర తీరం, చలి ఎక్కువగా ఉంది. దీంతో తొందరగా షూట్ కంప్లీట్ చేయాలని డైరెక్టర్ చెప్పినట్లు చేసేశాం.ల్లో రొమాంటిక్ సీన్స్ చేయడం అంత సులభం కాదు. నటీనటుల మధ్య మంచి అనుబంధం ఉండాలి. సౌకర్యవంతమైన వాతావరణం కూడా ఉండాలి అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. ఈ చిత్రం సెప్టెంబర్ 20న విడుదల కానుంది.



# పుష్ప-2కు అక్టోబరే డెడ్‌లైన్!

చిత్రీకరణతో పాటు కొనసాగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ పనులు 'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు హీరో అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సినీ ప్రేమికుల మెప్పు పొందిన సంగతి తెలిసిందే.

తాజాగా అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 ది రూల్ వస్తోంది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేయాడానికి ప్లాన్ చేశారు. అయితే చిత్రీకరణతో పాటు నిర్మాణానంతర పనులు బ్యాలెన్స్ ఉండటంతో మేకర్స్ డిసెంబరు 6కు వాయిదా వేశారు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన రెండు పాటలు, టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన చిత్రంపై మరింత అంచనాలు పెంచేశాయి. అయితే డిసెంబరు 6న విడుదల లక్ష్యంగా ఈ చిత్రం షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో జరుగుతోంది. చిత్రంలోని ముఖ్యతారలంతా పాల్గొంటున్న కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇవి ఈ చిత్రంలో మేజర్ హైలైట్‌గా ఉంటాయని యూనిట్ సభ్యులు అంటున్నారు. కాగా, ఈ చిత్రం షూటింగ్‌ను వచ్చే నెల 15లోగా పూర్తిచేయాలని దర్శక, నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. దాదాపుగా అక్టోబర్ 15 నాటికి చిత్రీకరణ పూర్తవుతుందనే విశ్వాసంతో ఉన్నారు. ఇక అక్టోబరు మూడో వారం నుంచి ప్రమోషన్స్‌ను ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. మైత్రీ మూవీ మేకర్స్ అండ్ సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# ఐఫా ఉత్సవానికి రామ్ చరణ్

IIFA 2024 ఉత్సవానికి రంగం సిద్ధమవుతోంది. ఈ ఉత్సవంలో సినీపరిశ్రమలకు చెందిన దిగ్గజాలు పాల్గొననున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, నటసింహా నందమూరి బాలకృష్ణ తదితరులు సెప్టెంబర్ 27న అబుదాబి యస్ ఐలాండ్‌లో జరగనున్న ఈ వేడుకలో పాల్గొననున్నారు. రామ్ చరణ్ గౌరవ అతిథిగా ఈవెంట్‌కి ప్రత్యేకతను ఆపాదించనున్నారు. దీంతో ఒకే ఈవెంట్లో మెగాస్టార్ - మెగా పవర్ స్టార్ ఇద్దరినీ ఒకే ఫ్రేమ్‌లో వీక్షించేందుకు అభిమానులకు అవకాశం ఉంది. అలాగే సమంతా రూత్ ప్రభుని సత్కరించనున్నారు. %-%ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ఇన్ ఇండియన్ సినిమా%-% అవార్డు సమంతకు దక్కనుంది. తనకు ఈ గౌరవం ఇచ్చినందుకు IIFA ఉత్సవానికి నటి సమంత కృతజ్ఞతలు తెలిపింది. ఆస్కార్-విజేత సౌండ్ డిజైనర్ రసూల్ పూకుట్టి, సినిమాటోగ్రాఫర్ రవి వర్మన్, ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి వంటి ప్రముఖులను ఈ వేదికపై సత్కరిస్తారు. వీరంతా భారతీయ సినిమా దృశ్య, శ్రవణ అనుభవాన్ని రూపొందించడంలో కీలక పాత్రలు పోషించారు. అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో స్టార్-స్టడెడ్ నైట్ ఈవెంట్ కోసం సర్వసన్నాహకాల్లో ఉంది. ఈ ఉత్సవం భారతీయ సినీపరిశ్రమలోని ప్రముఖులు, సౌత్ సినిమా నుండి సూపర్ స్టార్‌లతో విలక్షణ వేడుకగా మారనుంది. వేదికపై నిప్పులు చెరిగే ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఉండనున్నాయి. IIFA ఉత్సవ వేదిక దక్షిణ భారత సినిమా అత్యుత్తమ ప్రతిభతో ఒక అద్భుతమైన సమావేశ మందిరంగా మారనుంది. తాజాగా ఐఐఎఫ్ఏ ఉత్సవ ఇన్ స్టా లో రామ్ చరణ్ స్టన్నింగ్ అప్పియరెన్స్ ఉంటుందన్న ప్రకటన అభిమానలను మరింత ఉత్సాహపరుస్తోంది. ఇదే వేదికపై బాలీవుడ్ తారలు: ఈ వేడుకలో ఐశ్వర్యరాయ్ బచ్చన్, మణిరత్నం వంటి దిగ్గజాలు సందడి చేయనున్నారు. ఈ లైనప్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్, చియాన్ విక్రమ్, శివ కార్తికేయన్, రిషబ్ శెట్టి, నివిన్ పౌలీ, సింబు వంటి స్టార్‌లు కూడా ఉన్నారు. దక్షిణ భారత సినిమా గొప్పతనాన్ని వైవిధ్యాన్ని వీరంతా ప్రదర్శించిన ఘనులు.ఈ ఈవెంట్ సృజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక వారసత్వం తాలూకా శక్తివంతమైన ప్రదర్శనగా ఉంటుంది. ఇది చిరస్మరణీయ క్షణాలతో నిండిన అందమైన రాత్రిగా నిలుస్తుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613